ఆంధ్రజ్యోతి

శనివారం 23-1-2010 7

# ఉత్తమ పరిశ్రమలకు ఎలియాప్ అవార్డులు



ఎలియాప్ అధ్యక్షులు శివప్రసాద్ చేతుల మీదుగా ఉత్తమ పరిశ్రమల అవార్డులు అందుకుంటున్న దృశ్యం

తార్నాక, జనవరి 22(ఆన్‌లైన్): ఉత్పత్తుల్లో నాణ్యతను పాటిస్తూ ముందుకు సాగుతున్న పరిశ్రమలకు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల సంఘం ఎలియాప్-2009 అవార్డులను ప్రకటించింది. ఉస్మానియా యూనివర్సిటీలోని ఐపీఈలో జరిగిన ఓ కార్యక్రమంలో అవార్డులను ఆయా పరిశ్రమల అధినేతలకు అందజేశారు. బెస్ట్ టర్న్ ఓవర్ ఎలక్ట్రానిక్ కంపెనీ ఆఫ్ ఏపీ అవార్డు కింద కాదేవి ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్ ప్రథమ, ఎంఐసీ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ ద్వితీయ, లింక్‌వెల్ టెలీసిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ తృతీయ బహుమతులు అందుకున్నాయి. బెస్ట్‌ఎక్స్‌పోర్ట్ ఎలక్ట్రానిక్ విభాగంలో ఓఎస్ఐ గ్రూప్ అఫ్ కంపెనీ ప్రథమ, మిక్ ఎలక్ట్రానిక్స్ ద్వితీయ,లింక్‌వెల్ టెలీసిస్టమ్స్ తృతీయ అందుకున్నాయి. కార్యక్రమంలో ఎలియాప్ అధ్యక్షులు ఎస్.శివప్రసాద్, ఉపాధ్యక్షులు జి.శ్రీనివాస్‌రావు, కార్యదర్శి ఎల్‌వి రెడ్డి, సంయుక్త కార్యదర్శి ఎ.సురేష్ బాబు, కోశాధికారి కెకె.రాజు, అడ్మినిస్ట్రేటివ్‌అధికారి డి.వెంకట్‌రావు పాల్గొన్నారు.

ఈనాడు

హైదరాబాద్

శనివారం 23 జనవరి 2010 ★ 24 పేజీలు

# ఉత్తమ పరిశ్రమలకు అవార్డులు

**ఉస్మానియా యూనివర్సిటీ:** ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల సంఘం (ఎలియాప్) ఉత్తమ పరిశ్రమలకు అవార్డులను ప్రకటించింది. ఓయూ క్యాంపస్‌లోని ఐఈటీఈ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో అవార్డులను ఎలియాప్ అధ్యక్షులు ఎన్. శివప్రసాద్ అందచేశారు. ఉత్తమ టర్నోవర్ విభాగంలో కాదేవి ఇంజినీరింగ్ సంస్థ మొదటి, ఎంఐసీ ఎలక్ట్రానిక్ ద్వితీయ, లింక్‌వెల్ ఎలక్ట్రానిక్స్‌కు మూడో బహుమతి లభించాయి. ఉత్తమ ఎగుమతుల విభాగంలో ఓఎస్ఐ గ్రూపు కంపెనీకి ప్రథమ, ఎంఐసీకి ద్వితీయ, లింక్‌వెల్ టెలిసిస్టమ్‌కు తృతీయ బహుమతులు లభించారు. కార్యక్రమంలో కృష్ణప్రసాద్, పురుషోత్తమ, పరిపాలన కార్యదర్శి వెంకట్రావు పాల్గొన్నారు.

ELECTRONICS INDUSTRIES ASSO. OF A.P.